క్లుప్తంగా

ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



దిబ్బలను తొలగింపజేస్తున్న ఎంపీడీవో

వెదురుకుప్పం: స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ పురుషోత్తం అన్నారు. సోమవారం మండలంలోని తిరుమలయ్యపల్లె పంచాయతీలో స్థానిక సర్పంచ్ భారతి ఆధ్వర్యంలో చెత్త సేకరణ కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టారు. ఈసందర్భంగా ఎంపీడీఓ పురుషోత్తం మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీల్లో ఇంటి నుంచి చెత్తను సేకరిస్తున్నట్లు తెలిపారు. గ్రామ వీధులు, రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్త, దిబ్బలు, కుప్పలను తొలగిస్తున్నట్లు చెప్పారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు.

ఫిజియోథెరపీపై అవగాహన



సూచనలిస్తున్న వైద్యులు

వెదురుకుప్పం: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం గ్రామ సచివాలయ సిబ్బందికి ఫిజియోథెరపీపై అవగాహన సదస్సు నిర్వహించారు. హైదరాబాద్ నిజాం ఫిజియోథెరపీ సంస్థ ఆధ్వర్యంలో సూచనలు, సలహాలు ఇచ్చినట్లు ఎంపీడీఓ పురుషోత్తం తెలిపారు. ఎలాంటి మందుల ప్రమేయం లేకుండా చిన్న చిన్న ఎక్సర్‌సైజ్‌లు చేయడం ద్వారా శారీరకంగా వచ్చే వివిధ రకాల నొప్పులను నివారించుకోవచ్చని వైద్యులు సూచించారు. అదేవిధంగా కండరాలు, కీళ్ల, నరాల సామర్థ్యాన్ని పెంచుకోవడంపై సలహాలు ఇచ్చారు. సంస్థ వైద్యులు రమేష్, సంతోష్, కార్యదర్శులు పాల్గొన్నారు.

రిటైర్డ్ హెచ్‌ఎంకు సన్మానం



హెచ్‌ఎం సిద్ధయ్యను సన్మానిస్తున్న నేతలు

వెదురుకుప్పం: మండలంలోని పచ్చికాపల్లం జెడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎంగా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన సిద్ధయ్యను పలువురు ఘనంగా సన్మానించారు. సోమవారం పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ ప్రచార కమిటీ జిల్లా అధ్యక్షుడు బట్టే సుబ్రమణ్యం, గంగాధరనెల్లూరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు రాధిక మాట్లాడుతూ హెచ్‌ఎం సిద్ధయ్య సేవలు ఎనలేనివన్నారు. అనంతరం హెచ్‌ఎం సిద్ధయ్యను మాజీ యువత మండల అధ్యక్షుడు నరేష్‌రెడ్డి, దూదేకుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గఫూర్, నాయకులు పురంధర్ రెడ్డి, విజయభాస్కర్, వెంకటముని, మనోజ్‌రెడ్డి, నటరాజ్, పాఠశాల చైర్మన్ చెంగల్రాయుడు దుశ్శాలువలు కప్పి పూలమాల వేసి ఘనంగా సత్కరించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య



ర్యాలీ నిర్వహిస్తున్న ఎంఈవోలు, ఉపాధ్యాయులు

నగరి : ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ విద్యను అందిస్తున్నట్టు ఎంఈవోలు శ్రీదేవి, నమశ్శివాయం తెలిపారు. వారు సోమవారం ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థుల నమోదు కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా నగరి పట్టణ పరిధిలోని పెరుమాళ్ గుడి వీధిలో బ్యానర్లు, ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రుల వద్దకు వెళ్లి ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సదుపాయాలను వివరించారు. అందుబాటులో ఉన్న అత్యుత్తమ విద్యా బోధనను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీఆర్పీ హెచ్‌ఎం పార్వతీ దేవి, ఉపాధ్యాయులు సురేష్, సుహాసిని, సబీనాభాను, రీటా, చంద్రమ్మ, సంగీత, సీఆర్‌ఎంటీ శ్రీవాణి, ఎడ్యుకేషన్ అసిస్టెంట్ శిరీష, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి కుంభాభిషేకం

వెదురుకుప్పం: మండలంలోని పచ్చికాపల్లం పంచాయతీ పెద్దపోడుచేను గ్రామంలో నూతనంగా నిర్మించిన ఓంకార గణపతి ఆలయంలో మంగళవారం నుంచి కుంభాభిషేక మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మంగళ, బుధవారాల్లో రెండు రోజుల పాటు ప్రత్యేక పూజలు, హోమాలు జరుగుతాయన్నారు. బుధవారం స్వామివారి ప్రాణప్రతిష్ఠ, మహాపూజ, నైవేద్యం, పూర్ణాహుతి, మహా మంగళ హారతి పూజలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామీణ ప్రాంతాల్లో మద్యం ఏరులై పారుతోంది. బెల్టు షాపులను యథేచ్ఛగా నిర్వహిస్తూ ఎక్కడ పడితే అక్కడ విచ్చలవిడిగా మద్యం విక్రయిస్తున్నారు. ఈ విషయం తెలిసినా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో సూర్యుడు ఉదయించక ముందే మందుబాబుల చేతుల్లో మద్యం ఉందంటే పరిస్థితి ఎలా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. బెల్టు షాపుల నిర్వాహకుల నుంచి నెలవారీ మామూళ్లు తీసుకుని అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.



మద్యం షాపు వెనుక బార్‌ను తలపిస్తున్న పర్మిట్ గది

ఎనీటైం మద్యం

- కూటమి ప్రభుత్వంలో ఇష్టారాజ్యంగా విక్రయాలు
- నిబంధనలు గాలికి..
- చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు
- ముందస్తు ఒప్పందాలతోనని విమర్శలు

సాక్షి టాస్క్ ఫోర్స్ : విజయపురం మండలంలో 22 పంచాయతీలు, 88 గ్రామాలు ఉన్నాయి. నూతన ఎక్సైజ్ పాలసీ అమలులోకి వచ్చాక నాలుగు దుకాణాలకు ప్రభుత్వం అనుమది ఇచ్చింది. కూటమి నేతలు అధికారం అండతో గ్రామాల్లో రెండు మూడు బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు. విచ్చలవిడిగా మద్యం దొరుకుతుండడంతో గ్రామీణ ప్రాంతాల్లో మైనర్లు మద్యానికి బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నట్టు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనుమతి ఉన్న మద్యం దుకాణాల్లో ఉదయం పది నుంచి రాత్రి పది గంటల వరకు మాత్రమే విక్రయాలు సాగించాల్సి ఉన్నా ఎవరూ నిబంధనలు పాటించడం లేదు. దీనికి తోడు ఎక్కడ పడితే అక్కడ మద్యం విక్రయాలు సాగిస్తున్నారు. దీంతో తెల్లవారక ముందు నుంచే విక్రయాలు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.



ఉదయం 8 గంటలకే మద్యం విక్రయిస్తున్న దృశ్యం

బార్లను తలపిస్తున్న సిట్టింగ్ రూమ్‌లు

మద్యం షాపు పక్కన ఏర్పాటుచేసిన సిట్టింగ్ రూమ్‌లు బార్లను తలపిస్తున్నాయి. ఉదయం 6 గంటల నుంచి 10 వరకు, అలాగే రాత్రి 10 నుంచి 12 గంటల వరకు మద్యం విక్రయిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనల ప్రకారం మద్యం షాపుల పక్కన ఎలాంటి సిట్టింగ్ రూములు నిర్వహించకూడదు. మండలంలో విచ్చలవిడిగా గదులు ఏర్పాటుచేసి అక్కడే మద్యం తాగిస్తున్నా అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. ఇటీవల ఫుల్‌గా మద్యం తాగి ఇరు వర్గాలకు చెందిన యువకులు ఘర్షణకు దిగారు. ఒకరిపైఒకరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారు. ఇంత జరుగుతున్నా అధికారుల్లో చలనం లేదని స్థానికులు వాపోతున్నారు.

కూటమి నేతల ఒత్తిళ్లతో పట్టించుకోని అధికారులు

నిబంధనలను పక్కాగా అమలు చేయాల్సిన ఎక్సైజ్ అధికారులు కనీసం అటు వైపు దృష్టి సారించకపోవడం విమర్శలకు తావిస్తోంది. కూటమి పెద్దల నుంచి ఒత్తిళ్లు ఉండడంతోనే వారు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారం అండతో మద్యం వ్యాపారులు బహిరంగంగానే నిబంధనలు ఉల్లంఘిస్తున్నా వారి కళ్లకు కనిపించడం లేదని ప్రచారం జరుగుతోంది. మీడియాలో కథనాలు వచ్చినప్పుడు మాత్రం పోలీసులు, ఎక్సైజ్ అధికారులు తూతూమంత్రంగా దాడులు చేస్తున్నారు. అంతా బాగుందని చెప్పుకొనే ప్రయత్నం చేస్తున్నారనే ప్రచారం ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిబంధనలు ఉల్లంఘిస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

బెల్టు షాపుల జోరు...

మండలంలో ఎక్కువ మంది కూలి పనులు చేసుకుని జీవనం సాగిస్తూ ఉంటారు. పగలంగా శారీరకంగా అలసిపోయిన వారు సాయంత్రం మద్యం తాగుతూ ఉంటారు. దీన్ని ఆసరాగా తీసుకున్న మద్యం దుకాణదారులు, కూటమి నేతలతో కుమ్మక్కై గ్రామాల్లో బెల్టు షాపులను ప్రోత్సహించి మద్యం విక్రయాలు చేస్తున్నారు. అదేవిధంగా మద్యం దుకాణదారులు సిండికేట్‌గా మారి ఎమ్మార్పీకి అదనంగా మద్యం విక్రయిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మద్యం ఏరులై పారుతుండడంతో రోడ్డు ప్రమాదాలు కూడా ఎక్కువగానే జరుగుతున్నాయి.

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

నింద్ర: మండలంలోని రైతులు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయాధికారి తులసీరాం తెలిపారు. స్థానిక మండల వ్యవసాయశాఖ కార్యాలయంలో సోమవారం రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు తినడం వల్ల కలిగే లాభాలను వివరించారు. ఆయన మట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని చెప్పారు. అంతేగాక భూమి సారవంతమవుతుందని, అధిక దిగుబడులు వస్తాయని వివరించారు.

నవధాన్యాల సాగుతో భూమికి మేలు



ర్యాలీ చేస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

నగరి : నవధాన్యాలను సాగు చేయడం ద్వారా జీవ వైవిధ్యం పెరిగి భూమికి ఎంతో మేలు జరుగుతుందని ప్రకృతి వ్యవసాయ విభాగం మాస్టర్ ట్రైనర్ చంద్రశేఖర్ తెలి పారు. మండలంలోని ఎం.కొత్తూరు గ్రామంలో సోమవారం ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో నవధాన్యాల సాగు– రైతుకు మేలు అనే అంశంపై అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. బీజామృతంతో విత్తనశుద్ధి, నవధాన్యాల సాగు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా వసంతోత్సవం ముగింపు



పురవీధుల్లో ఊరేగుతున్న రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలుడు, సీతాసమేత కోదండరాములు

కార్వేటినగరం: స్థానిక శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న వసంతోత్సవం సోమవారం వైభవంగా ముగిసింది. వేద పండితులు వేకువజామున స్వామివారిని సుప్రభాతసేవతో మేల్కొలిపి శుద్ధి, తోమాలసేవ, అర్చన, కొలువు వంటి నిత్యకైంకర్యాలు నిర్వహించారు. వంసతోత్సవాలను పురస్కరించుకుని మధ్యాహ్నం 2 గంటలకు రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారితో పాటు కోదండరామ స్వామి వారి ఉత్సవమూర్తులకు పాలు,పెరుగు, చందనం, పసుపు, తేనె, నారికేళ వంటి సుగంధ జలాలతో వైభవంగా స్నపన తిరుమంజనం చేపట్టారు. అదేవిధంగా సాయంత్రం 6 గంటలకు ఆస్థానం, రాత్రి 7 గంటలకు రుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామివారు, సీతాసమేత కోదండరాములు స్వామివారిని పట్టువస్త్ర, సుగంధ పుష్పాలు, విశేష ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి తిరుచ్చి వాహనాలపై కొలువుదీర్చారు. మంగళవాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు ఇంటింటా కర్పూర హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి 9 గంటలకు స్వామివారికి ఏకాంతసేవ నిర్వహించారు. దీంతో వసంతోత్సవాలు వైభవంగా ముగిశాయి. కార్యక్రమంలో డిప్యూటీ ఈఓ నాగరత్న, సూపరింటెండెంట్ మునిశేఖర్, ఆలయ అధికారి సురేష్‌కుమార్, అర్చకులు రమేష్, శబరి, గోపాలాచారి, షరాబ్ బాబుసురేష్, టీటీడీ సిబ్బంది పాల్గొన్నారు.



సీతారాములు, వేణుగోపాలుడికి తిరుమంజనం నిర్వహిస్తున్న వేదపండితులు

వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

నింద్ర: మండలంలోని నింద్ర క్రాస్ రోడ్డు వద్ద వున్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుమలకు కాలినడకన వెళుతున్న చెన్నైలోని పెరంబూరుకు చెందిన భక్తులు మార్గమధ్యంలో నింద్ర క్రాస్ వద్ద వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. వారికి మధ్యాహ్నం స్థానికులు అన్నదానం చేశారు.

కాళభైరవ స్వామికి విభూది అలంకరణ

నగరి : స్థానిక కామాక్షి సమేత కరకంతేశ్వర ఆలయంలోని కాళభైరవ సన్నిధిలో సోమవా రం కాళభైరవ అష్టమి పూజలను వైభవంగా నిర్వహించారు. స్వామికి పాలు, పెరుగు పంచామృతం, పన్నీరుతో అభిషేకం చేశారు. అనంతరం స్వామికి విభూదితో అలంకరించి భక్తులకు దర్శనం కలిగించారు. అభిషేక పూజల్లోను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. స్వామిని దర్శించుకున్నారు. భక్తులకు ఆలయ నిర్వాహకులు ప్రసాదాలతో పాటు, స్వామి వారి క్యాలెండర్లను అందజేశారు.

పేద దిబ్బల తొలగింపు

పాలసముద్రం : పరిసరాల శుభ్రతలో భాగంగా సోమవారం ఎంపీడీవో విద్యావతి, సర్పంచ్ గాలి మహేష్ బాబు రోడ్డుకు ఇరువైపులా పేడ దిబ్బలను జేసీబీ సహాయంతో తొలగించారు. శ్రీకావేరి రాజుపురం పంచాయతీలో సోమవారం పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా వీధుల్లో పేడ దిబ్బలు, ముళ్లకంపలను తొలగించి శుభ్రం చేశారు. పరిసరాల శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

మునస్వామి నాయుడికి పరామర్శ



మునస్వామినాయుడితో మాట్లాడుతున్న నారాయణస్వామి

పాలసముద్రం : మండలంలోని కేజే పురం పంచాయతీ బలిజకండ్రిగ గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు మునస్వామినాయుడిని సోమవారం మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో బాగా విశ్రాంతి తీసుకోవాలని మునస్వామినాయుడికి సూచించారు. వైద్యుల సలహాలు తీసుకుని మందులు సక్రమంగా వాడాలన్నారు. ఆయన వెంట జెడ్పీటీసీ అన్బళగన్, మాజీ మండల కన్వీనర్ సుందరరాజు, సుబ్రమణ్యారెడ్డి, సర్పంచ్‌లు లిల్లీనందన్, అనురేఖ, ఎంపీటీసీ గోవిందరాజు, వైస్ ఎంపీపీ పుష్పప్రకాష్, పోలయ్య, రవిరెడ్డి, షణ్ముగరెడ్డి, గోపాల్, సుబ్రహ్మణ్యం, చంద్రకాంత్, అంబేద్కర్(కుట్టి), సురేష్, మునిరత్నం, పద్మనాభనాయుడు, చలయ్య, ధనపాల్, శేఖర్, నటరాజ్ ఉన్నారు.

విద్యుత్ షాక్‌తో వానరం మృతి

నగరి : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పక్కనున్న ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం వద్ద ఏర్పాటుచేసిన ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదాలకు నిలయంగా మారింది. ఇక్కడ విద్యుత్ షాక్ తగిలి వానరాలు మృతిచెందుతున్నాయి. ఈ క్రమంలోనే సోమవారం సాయంత్రం మరో వానరం బలైంది. ఆంజనేయ స్వామి ఆలయం ముందే ఇలాంటి సంఘటనలు జరుగుతుండడంపై మున్సిపల్ చైర్మన్ పీజీ నీలమేఘం ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ అధికారులు, సూపర్ మార్కెట్ యాజమాన్యం వారిని సంఘటనా ప్రాంతానికి రప్పించి వానరం మృతదేహాన్ని వారికి చూపారు. దీనికి ఎవరు బాధ్యత తీసుకుంటారని మండిపడ్డారు. మరోసారి ఇలాంటి సంఘటన జరగకుండా ట్రాన్స్‌ఫార్మర్ వద్ద భద్రతా చర్యలు చేపట్టాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.



అధికారులతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్



విద్యుత్ షాక్‌తో మృతిచెందిన వానరం

వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల అధ్యక్షుల నియామకం

నగరి : వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నగరి నియోజకవర్గంలో మున్సిపాలిటీలు, మండలాలకు అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

నగరి మున్సిపాలిటీలో..

యువత విభాగం అధ్యక్షుడిగా ఎం.యాహన్, మహిళా విభాగానికి జి.వరలక్ష్మి, రైతు విభాగానికి నరసింహులు రెడ్డి, బీసీ సెల్‌కు ఈకే అయ్యప్పన్, ఎస్సీ సెల్‌కు కె.చిన్నదొరై, ఎస్టీ సెల్‌కు గోవిందరాజులు, మైనార్టీ సెల్‌కు కె.మూసాబాయ్, క్రిస్టియన్ మైనార్టీ సెల్‌కు వీడీ దినకర్, విద్యార్థి విభాగానికి సీఈ ధనపాల్, వలంటీర్ వింగ్‌కు పి.జగదీశ్వరన్, మునిసిపల్ వింగ్‌కు ఎస్‌ఏ అరుణాచలం, ఆర్‌టీఐ వింగ్‌కు టీవీ సురేష్, గ్రీవెన్స్ సెల్‌కు ఖాజాబాయ్, వాణిజ్య విభాగానికి సంబంధం, వీవర్స్ వింగ్‌కు శశికుమార్, వైఎస్‌ఆర్ టీయూసీకి టీకే హరి, అంగన్‌వాడీ విభాగానికి ఎస్.ఉష, లీగల్ సెల్‌కు నాగరాజు, కల్చరల్ వింగ్‌కు వి.దొరవేలు రెడ్డి, సోషల్ మీడియా వింగ్‌కు అరుల్, ఐటీ వింగ్‌కు బి.జ్యోతి, దివ్యాంగ విభాగానికి ఎన్‌జీ అన్బళగన్, బూత్ కమిటీ వింగ్‌కు క్రిష్ణ కుమార్, పబ్లిసిటీ వింగ్ కేఆర్ అయ్యప్పన్ నియమితులయ్యారు.

నగరి రూరల్ మండలంలో..

నగరి రూరల్ మండలం యువత విభాగం అధ్యక్షుడిగా గురుమూర్తి, మహిళా విభాగానికి మహబూబ్‌బనిసా, రైతు విభాగానికి ఏలుమలై రెడ్డి, బీసీ సెల్‌కు ఢిల్లీబాబు, ఎస్సీ సెల్‌కు నాగరాజు, ఎస్టీ సెల్‌కు మారిముత్తు, మైనార్టీ సెల్‌కు ఇమ్రాన్, క్రిస్టియన్ మైనార్టీ సెల్‌కు గుణశేఖర్, విద్యార్థి విభాగానికి గోవర్ధన్, వలంటీర్ వింగ్‌కు వెంకటేష్, పంచాయతీ వింగ్‌కు ఎం.సంజీవరెడ్డి, ఆర్‌టీఐ వింగ్‌కు సత్య, గ్రీవెన్స్ సెల్‌కు పి.సత్యరాజ్, వాణిజ్య విభాగానికి ఎ.భూపతి, వీవర్స్ వింగ్‌కు కె.బాలాజి శెట్టి, వైఎస్‌ఆర్ టీయూసీకి జగన్‌మోహన్ రెడ్డి, అంగన్‌వాడీ విభాగానికి సోఫియా, లీగల్ సెల్‌కు హెంద్రీ, కల్చరల్ వింగ్‌కు సుబ్రమణ్యం, సోషల్ మీడియా వింగ్‌కు హాసిమ్, ఐటీ వింగ్‌కు హేమాద్రి, దివ్యాంగ విభాగానికి సురేష్, డాక్టర్స్ వింగ్‌కు వెంకటేష్, బూత్ కమిటీస్ వింగ్‌కు నిరంజన్‌రెడ్డి, పబ్లిసిటీ వింగ్‌కు పళని నియమితులయ్యారు.

పుత్తూరు మున్సిపాలిటీలో..

పుత్తూరు మున్సిపాలిటీలో యువత విభాగం అధ్యక్షుడిగా ఎం.రాము, మహిళా విభాగానికి వి.జయలక్ష్మి, రైతు విభాగానికి ఎస్.ఈశ్వరయ్య యాదవ్, బీసీ సెల్‌కు కె.వెంకటేశ్ రెడ్డి, ఎస్సీ సెల్‌కు పద్మనాభ, ఎస్టీ సెల్‌కు ఎస్.శివకుమార్, మైనార్టీ సెల్‌కు ఎస్.మొహమ్మద్ జాఫర్, క్రిస్టియన్ మైనార్టీ సెల్‌కు ఆర్.మనోజ్, విద్యార్థి విభాగానికి ఎస్.దీపేష్, వలంటీర్ వింగ్‌కు పి.యువరాజు, మునిసిపల్ వింగ్‌కు ఎస్.బాలాజి, ఆర్‌టీఐ వింగ్‌కు పి.రవిశంకర్ వర్మ, గ్రీవెన్స్ సెల్‌కు జి.కుమార్‌రెడ్డి, వాణిజ్య విభాగానికి ఏఎస్ వెంకటేశ్ రెడ్డి, వీవర్స్ వింగ్‌కు గోపిరమణ, వైఎస్‌ఆర్ టీయూసీకి వి.శేఖర్, అంగన్‌వాడీ విభాగానికి ఎం.మణి, లీగల్ సెల్‌కు పీజీ వెంకటేశ్, కల్చరల్ వింగ్‌కు కె.చక్రపాణి, సోషల్ మీడియా వింగ్‌కు కె.శివ, ఐటీ వింగ్‌కు కె.ఎస్.మనోజ్‌రెడ్డి, డాక్టర్స్ వింగ్‌కు ఎ.ప్రసాద్, బూత్ కమిటీ వింగ్‌కు ఎస్‌ఆర్ సురేష్‌బాబు(చిన్న), పబ్లిసిటీ వింగ్ కే.భరత్‌కుమార్ (బాచీ) నియమితులయ్యారు.

పుత్తూరు రూరల్ మండలంలో..

పుత్తూరు రూరల్ మండలం యువత విభాగం అధ్యక్షుడిగా నవీన్‌కుమార్, మహిళా విభాగానికి పి.కళ్యాణి, రైతు విభాగానికి శ్రీనివాసులు రెడ్డి, బీసీ సెల్‌కు మునస్వామిరెడ్డి, ఎస్సీ సెల్‌కు జి.మునిరాజు, ఎస్టీ సెల్‌కు వెంకటేశులు, క్రిస్టియన్ మైనార్టీ సెల్‌కు ఇ.దాసు, విద్యార్థి విభాగానికి పి.గాంధీ, వలంటీర్ వింగ్‌కు గోపియాదవ్, పంచాయతీ వింగ్‌కు తిరుమల రెడ్డి, ఆర్‌టీఐ వింగ్‌కు కె.సుధాకర్, గ్రీవెన్స్ సెల్‌కు వీటీ కార్తీక్ రెడ్డి, వాణిజ్య విభాగానికి దినేష్ యాదవ్, వీవర్స్ వింగ్‌కు ఎ.రామయ్య, వైఎస్‌ఆర్ టీయూసీకి ఎ.గిరిజాప్రసాద్, అంగన్‌వాడీ విభాగానికి జె.రాజరత్నం, లీగల్ సెల్‌కు ప్రేమ్‌కుమార్, కల్చరల్ వింగ్‌కు బాబు, సోషల్ మీడియా వింగ్‌కు ఎ.గాంధీ, ఐటీ వింగ్‌కు సందీప్, బూత్ కమిటీస్ వింగ్‌కు దేవేందర్ రెడ్డి, పబ్లిసిటీ వింగ్‌కు జయకుమార్ నియమితులయ్యారు.

నింద్ర మండలంలో..

నింద్ర మండల యూత్ అధ్యక్షుడిగా రాజమానిక్యం (గుణ), మహిళా విభాగానికి ఎస్.గోవిందమ్మ, రైతు విభాగానికి కూమార్, బీసీ సెల్‌కు హేమాద్రి యాదవ్, ఎస్సీ సెల్‌కు ఎస్.గోపీకృష్ణ ఎస్టీ సెల్‌కు మోహన్, మైనారిటీ సెల్‌కు నజీర్ బాషా, క్రిస్టియన్ మైనారిటీ సెల్‌కు పరుశురాం, విద్యార్థి విభాగానికి పవన్ కూమార్, వలంటీర్ విభాగానికి డి.కైలాసం(చార్లీ) పంచాయతీ రాజ్ విభాగానికి కే.రేవతి, ఆర్‌టీఐ విభాగానికి మునిరాజ్, గ్రీవెన్స్ సెల్‌కు సత్యరాజ్, వాణిజ్య విభాగానికి భూపాల్, వైఎస్సార్ టీయూసీ విభాగానికి రామచంద్రయ్య యాదవ్, అంగన్‌వాడీ విభాగానికి చెంచమ్మ, లీగల్ విభాగానికి చిరంజీవి, కల్చరల్ విభాగానికి కృష్ణయ్య, సోషల్ మీడియా విభాగానికి సత్య, ఐటీ విభాగానికి లక్ష్మణమూర్తి, దివ్యాంగుల విభాగానికి బసవయ్య, వివిధ కమిటీల విభాగం డి.మురళీ రాజు, పబ్లిసిటీ విభాగానికి కె.శివలింగం ఆచారి నియమితులయ్యారు.

వడమాలపేటలో...

వడమాలపేట మండలం మహిళా విభాగం అధ్యక్షులుగా కమల, రైతు విభాగానికి అయ్యప్ప రెడ్డి, బీసీ సెల్‌కు చిన్నబ్బ, ఎస్సీ సెల్‌కు రంగనాథం, ఎస్టీ సెల్‌కు శంకర్, ముస్లిం మైనారిటీ సెల్‌కు సత్తార్, క్రిస్టియన్ మైనారిటీ సెల్‌కు కృష్ణయ్య, స్టూడెంట్ వింగ్‌కు సుదర్శనం, పంచాయతీ రాజ్ వింగ్‌కు చంద్ర, వలంటీర్ వింగ్‌కు చంద్ర, ఆర్టీఐ వింగ్‌కు పవన్, గ్రీవెన్స్ సెల్‌కు నిరంజన్ రెడ్డి, వాణిజ్య విభాగానికి చంద్రారెడ్డి, వీవర్స్ వింగ్‌కు సుబ్రహ్మణ్యం, వైఎస్‌ఆర్‌టీయూసీకి దినేష్, అంగన్‌వాడీ వింగ్‌కు మంగమ్మ, లీగల్ సెల్‌కు సరదా, కల్చరల్ వింగ్‌కు గంగులమ్మ, సోషల్ మీడియా వింగ్‌కు గంగాధరం, ఐటీ వింగ్‌కు దీపు, డాక్టర్స్ వింగ్‌కు బాబు, బూత్ కమిటీ వింగ్‌కు కృష్ణకుమార్, పబ్లిసిటీ వింగ్‌కు నందయ్య నియమితులయ్యారు.

విజయపురం మండలంలో..

విజయపురం మండలం యూత్ వింగ్ అధ్యక్షుడిగా గౌతం, మహిళా విభాగానికి శాంతి, రైతు విభాగానికి శ్రీరాములు రెడ్డి, బీసీ సెల్‌కు పాండియన్, ఎస్సీ సెల్‌కు నాగరాజు, ఎస్టీ సెల్‌కు శంకర్, ముస్లిం మైనారిటీ సెల్‌కు మస్తాన్, క్రిస్టియన్ మైనారిటీ సెల్‌కు బాబు, స్టూడెంట్ వింగ్‌కు నాని, పంచాయతీ రాజ్ వింగ్‌కు నాగరాజన్, వలంటీర్ వింగ్‌కు కార్తీక్, ఆర్టీఐ వింగ్‌కు కన్నన్, గ్రీవెన్స్ సెల్‌కు బిరేంద్రవర్మ, వాణిజ్య విభాగానికి భాస్కర్‌రాజు, వైఎస్‌ఆర్ టీయూసీకి దేవరాజులు, అంగన్‌వాడీ వింగ్‌కు సుజాత, లీగల్ సెల్‌కు కృష్ణారెడ్డి, కల్చరల్ వింగ్‌కు వెంకటేశులు, సోషల్ మీడియా వింగ్‌కు హరీష్‌కుమార్, ఐటీ వింగ్‌కు చంద్రన్, దివ్యాంగుల వింగ్‌కు షణ్ముగం, బూత్ కమిటీ వింగ్‌కు ప్రసన్న, పబ్లిసిటీ వింగ్‌కు శ్రీహరి నియమితులయ్యారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

విజయపురం : గర్భిణులు పౌష్టికాహారం తీసుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని సీడీపీవో కృష్ణవేణి తెలిపారు. మండల కేంద్రమైన విజయపురంలో సోమవారం పోషణ్ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ బిడ్డకు తల్లి పాలు అమృతమన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించాలని సూచించారు. తద్వారా పిల్లల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, ఎదుగుదల బాగుంటుందని వివరించారు. గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వ్యాధులను దూరం చేయవచ్చన్నారు. గర్భిణులు, బాలింతలు తినే ఆహారంలో చిరుధాన్యాలు చేర్చుకోవాలని తెలిపారు. అలాగే ఆకుకూరలు, కాయకూరలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ప్రసవ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ముర్రుపాలు, 6 నెలలు పాటు తప్పకుండా తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వలన కలిగే ప్రయోజనాలపై డాక్టర్ విష్ణుప్రియ వివరించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి మానహారం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేంద్ర, సూపర్‌వైజర్ లక్ష్మి, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.





పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తున్న సీడీపీవో, అవగాహన ర్యాలీ చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

మృత్యుంజయుడికి ప్రత్యేక పూజలు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలోని మృత్యుంజయస్వామికి సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఇందులో భాగంగా స్వామి వారికి చందనం, నారికేళ్ల, పసుపు, కుంకుమ, విభూధి వంటి వాటితో అభిషేకాలు చేశారు. అనంతరం విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయ అధికారులు, వేదపండితులు పాల్గొన్నారు.